RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

హైదరాబాద్ | సంపుటి : 1 | సంచిక : 317 | బుధవారం | 22 - 05 - 2024 | పేజీలు : 4 | వెల : 5.00

## జీహెచ్ఎంసీ సిబ్బంది దౌర్జన్యం



3

# రేవంత్‌కు గ్యారంటీల కష్టాలు

- పెండింగ్‌లో ఉన్న కీలక హామీలు
- లోక్‌సభ ఎన్నికల కోడ్ నేపథ్యంలో అమలు వాయిదా
- తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే మొదలైన ఆర్థిక కష్టాల




హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : తెలంగాణలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలు అమలు చేయడంతోపాటు 420 హామీలతో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టో విడుదల చేసింది. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించారు. ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచారు. తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్ అమలు ప్రారంభించారు. అయితే అర్హులు చాలా మంది ఈపథకాలకు నోచుకోవడం లేదు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకురూ.2500 ఆర్థికసాయం, పింఛన్ల పెంపు, రైతు భరోసా పెంపు, ధాన్యా నికి రూ.500 బోనస్, రైతుల పంట రుణాల మాఫీ, విద్యార్థులకు స్కూటీలు, స్టూడెంట్ రుణ కార్డులు, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, మండలానికో మోడల్ పాఠశాల ఏర్పాటు ఇలా అనేక కీలక హామీలు పెండింగ్‌లో ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కోడ్ సాకుతో వీటి అమలు వాయిదా వేసింది రేవంత్ సర్కార్ .తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌కు ఆదిలోనే ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. పౌరసరఫరాల శాఖకు రూ.52,067.03 కోట్ల అప్పులు ఉండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ రుణాలపై వడ్డీ కారణంగానే ప్రతీనెల రూ.3,645.25 కోట్లు నష్టపోతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మొన్నటి వరకు లోక్‌సభ ఎన్నికల బిజీలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు పాలనపై దృష్టిపెట్టారు. ఈ క్రమంలో పంట రుణాల మాఫీపై ప్రత్యేక దృష్టిపెట్టినట్లు తెలుస్తోంది. ఆగస్టు 15 నాటికి రుణమాఫీకి అవసరమైన రూ.30 వేల కోట్లు సమీకరించాలని అధికా రులను

2

## మెట్రో నష్టాలు నిజం కాదా



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : ఆ మధ్య హైదరాబాద్ మెట్రో ఎండీ విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడాడు గుర్తుంది కదా.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు ప్రయాణం.. మెట్రోను బాగా దెబ్బతీస్తోంది. వచ్చే ప్యాసింజర్లు బాగా తగ్గిపోయారు. ఇలాగైతే మెట్రోను మూసుకోవడమే.. అని అన్నాడు... హైదరాబాద్ ఆదాయం పడిపోతుంది. అదే మా కేసీఆర్ ఉండి ఉంటే ఇట్లుండేదా.. అసలు ప్రజలు మాకు తప్ప కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటు వేశారు.. రేవంత్ రెడ్డి ని ఎందుకు ముఖ్యమంత్రిని చేశారు.. అన్నట్టుగా రాసుకు వచ్చింది.. నిజంగానే మెట్రో నష్టాల్లో ఉందా.. మెట్రో ఎండీ వ్యాఖ్యలు చేయడం.. దానికి తగ్గట్టుగా నమస్తే తెలంగాణ మసాలా పూయడం.. భారత రాష్ట్ర సమితి నాయకులు తమదైన శైలిలో విమర్శలు చేయడం.. ఇవన్నీ చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన

2

## తీన్మార్ మల్లన్నకు అంత వీజీపం కాదు



ప్రభాత సూర్యుడు : వరంగల్, వరంగల్,ఖమ్మం,నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక తీన్మార్ మల్లన్నకు అంత ఈజీ కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కాంగ్రెస్ తరపున బరిలో నిలిచిన ఆయన తన ప్రత్యర్థుల నుంచి గట్టి పోటీనే ఎదుర్కొనున్నారు. బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి,కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్,నిరుద్యోగుల్లో విశేష ఆదరణ ఉన్న అశోక్ సార్ ల నుంచి తీన్మార్ మల్లన్నకు టఫ్ కాంపిటీషన్ ఉండనుంది. బిజెపి నుంచి బిఆర్ఎస్ లో చేరిన రాకేష్ రెడ్డి ఉన్నత విద్యావంతుడు. ఆయన బిట్స్ ఫీలాని విద్యార్థి. రాకేష్ రెడ్డి బిజెపి నుంచి బీఆర్ఎస్ లో చేరినప్పటికీ..ఆయనకు ఇప్పటికీ ఆ పార్టీ క్యాడర్లో సానుకూల అభిప్రాయమే ఉంది. దీంతోపాటు ఇటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయిలో సహకరిస్తే రాకేష్ రెడ్డి గట్టి పోటీనే ఇవ్వనున్నారు. మల్లన్నకు పోలయ్యే చాలా ఓట్లను రాకేష్ రెడ్డి చీల్చేసే అవకాశముంది.ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో మల్లన్నకు ఎంతో కొంత పోటీనిచ్చే క్యాండిడేట్ కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్.

2

## కిర్గిస్థాన్‌లో తెలంగాణ విద్యార్థుల కష్టాలు

### – ఘటనలపై ఆరా తీసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు : కిర్గిస్థాన్‌లో ఇంకా టెన్షన్ వాతావరణం కొనసాగుతోంది. పలుచోట్ల విదేశీ విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో భద్రతను పెంచినప్పటికీ.. వారంతా హాస్టల్ గదులకే పరిమితం కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ కీలక ప్రకటన చేసింది. ఈ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం ఆరా తీశారు. కిర్గిస్థాన్‌లో భారతీయ విద్యార్థుల కష్టాలు కొనసాగుతున్నాయి. గత శుక్రవారం సాయంత్రం నుంచి కిర్గిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో విదేశీ విద్యార్థులపై మూకదాడులు జరుగుతున్నాయి. పలుచోట్ల విదేశీ విద్యార్థులు ఉన్న ప్రాంతాల్లో భద్రతను పెంచినప్పటికీ.. వారంతా హాస్టల్ గదులకే పరిమితం

2

## సేఫ్టి పరీక్షల్లో పతంజలి ఫెయిల్

2




## ఆప్ కు మరో ముప్పు




3

న్యూఢిల్లీ, ప్రభాత సూర్యుడు : దేశ రాజధాని దిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ సర్కార్ కేంద్ర ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారింది.

## ఉద్యోగాల మాటే లేదు



3

నల్లగొండ, ప్రభాత సూర్యుడు : నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# కిర్గిస్థాన్‌లో తెలంగాణ విద్యార్థుల కష్టాలు

మొదటిపేజీ తరువాయి

కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే కిర్గిస్థాన్‌లోని భారతీయ రాయబార కార్యాలయం మాత్రం అక్కడ పరిస్థితి అదుపులో ఉందని తెలిపింది. విద్యార్థుల కు సమస్యలు ఉంటే తమను సంప్రదించాలని కోరింది. కిర్గిస్థాన్ ఘటనలపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని.. అంతా క్షేమంగానే ఉన్నారని రాయబారి తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి కిర్గిస్థాన్ వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతుండటంతో సీఎం రేవంత్ స్పందించారు.

కిర్గిస్థాన్‌లో తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు మాజీమంత్రి హరీష్‌రావు. కిర్గిస్థాన్‌లో భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి సీఎం కార్యాలయంతో పాటు భారత విదేశాంగ మంత్రి జైశంకర్, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయ అధికారులు దౌత్యపరంగా పటిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కిర్గిస్థాన్‌లో చదువుకుంటున్న 2000 మంది ఏపీ విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత జీవీఎల్ నరసింహారావు కేంద్రాన్ని కోరారు. జీవీఎల్ విజ్ఞప్తికి కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ సానుకూలంగా స్పందించారు. కిర్గిస్థాన్‌లో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ. ఒక విద్యార్థి తనకు ఫోన్ చేసి ఐదు రోజులుగా ఏమీ తినలేదని చెప్పినట్లు ఆయన తెలిపారు. మన విద్యార్థుల రక్షణ కోసం కేంద్ర మంత్రి జైశంకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. అక్కడి పరిస్థితులు మెరుగుపడకపోతే భారతీయ విద్యార్థుల్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేయాలని కోరారు.

# సేఫ్టీ పరీక్షల్లో పతంజలి ఫెయిల్




ముంబై, ప్రభాత సూర్యుడు : అత్యంత జనాధరణ పొందిన ప్రొడక్ట్స్ లో 'పతంజలి ప్రొడక్ట్స్' ఒకటి. ఇండియాలోనే కాదు.. విదేశాలకు కూడా పంతజలి తమ ప్రొడక్ట్స్ ను ఎగుమతి చేస్తుంటుంది. కొవిడ్ సమయంలో పతంజలి ఆయుర్వేదిక్ ప్రొడక్ట్స్ కు మార్కెట్ లో తీవ్ర కొరత ఏర్పడిందంటే వాటి వాడకం ఎంత మేరకు ఉందో అర్థం అవుతుంది. అయితే, వాటిలో నాణ్యత సరిగా ఉండడం లేదని చాలా సార్లు ఆరోపణలు వస్తూనే ఉంటాయి. కొన్ని సార్లు అవి రుజువవుతుంటాయి కూడా.. 2019లో జరిగిన కేసుకు సంబంధించి అసిస్టెంట్ మేనేజర్ సహా ముగ్గురికి జైలు శిక్ష విధిస్తూ పితోర్గఢ్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు. పతంజలి సోయా పప్పు ఆహార పరీక్షలో విఫలమైనందుకు ఆయుర్వేద లిమిటెడ్ కు ఆరు నెలల జైలు శిక్షతో పాటు జరిమానా విధించింది. పితోర్గఢ్లోని బెరినాగ్లోని మెయిన్ మార్కెట్ లో లీలా ధార్ పాఠక్ దుకాణంలో సోన్ పాపిడీ (స్వీట్) గురించి ఆందోళనలు వ్యక్తం కావడంతో ఫుడ్ సేఫ్టీ ఇన్ స్పెక్టర్ 2019, అక్టోబర్ 17న తనిఖీలు చేపట్టారు. నమూనాలు సేకరించి రాంనగర్ లోని కనాహా జీ డిస్ట్రిబ్యూటర్ కు, హరిద్వార్ లోని పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ కు నోటీసులు జారీ చేశారు. ఉధమ్ సింగ్ నగర్ లోని రుద్రాపూర్ లోని స్టేట్ ఫుడ్ అండ్ డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ లో 2019, మే 18న ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించారు. సోని పాపిడీ స్వీట్ నాణ్యతగా నాణ్యత లేదని రాష్ట్ర ఆహార భద్రత శాఖకు ల్యాబ్ నుంచి 2020, డిసెంబర్ న నివేదిక అందింది. దీంతో వ్యాపారవేత్త లీలా ధార్ పాఠక్, డిస్ట్రిబ్యూటర్ అజయ్ జోషి, పతంజలి అసిస్టెంట్ మేనేజర్ అభిషేక్ కుమార్ పై కేసులు నమోదయ్యాయి. విచారణ అనంతరం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006లోని సెక్షన్59 ప్రకారం పాఠక్, జోషి, కుమార్ కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.5,000, రూ.10,000, రూ.25,000 జరిమానా విధించింది. 'ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్ 2006 ప్రకారం కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టులో సమర్పించిన సాక్ష్యాలు ఉత్పత్తి నాణ్యతను స్పష్టంగా చూపించాయని' ఫుడ్ సేఫ్టీ అధికారి స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాల విషయంలో రాజీ పడబోమని చెప్పిన ఆయన పతంజలి తన ప్రొడక్ట్స్ విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

# రేవంత్‌కు గ్యారంటీల కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఆదేశించినట్లు తెలుస్తోంది. కోడ్ కారణంగా ఇప్పటికే రూ.10 వేల కోట్లు రాష్ట్ర ఖజానాలో ఉన్నట్లు సమాచారం. భూముల విలువల పెంపు, భూముల అమ్మకం, ఇతర ఆదాయ మార్గాలతో మిగతా రూ.20 కోట్లు సేకరించే ఆలోచనలో రేవంత్ సర్కార్ ఉంది. ఈమేరకు అన్ని శాఖలతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పంట రుణాలు మాఫీ చేయడంతోపాటు ఆరు గ్యారంటీల్లోని మహిళలకు రూ.2,500 ఆర్థికసాయం, పెన్షన్ల పెంపు, విద్యార్థినులకు స్కూటీలు ఆర్థిక భారంతో కూడుకున్నవే. ప్రస్తుతం ప్రభుత్వ ఖజానా దృష్ట్యా హామీలు అమలు చేయడం అంత ఈజీ కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పిన సీఎం రేవంత్ ఇప్పటికి నాలుగే అమలు చేస్తున్నారు. మిగతా వాటిని అమలు చేయడంతోపాటు రుణమాఫీ చేయడానికి నిధులు లేవు. ఇప్పటికే రైతుబంధు చెల్లింపులో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. కేంద్రంలో కాంగ్రెస్ సారథ్యంలోని ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందనా ఆశతో తెలంగాణ సీఎం రేవంత్ ఉన్నారు. ఆ ధీమాతోనే ఆగస్టు 15లోగా రైతులు రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించారని తెలుస్తోంది. కేంద్ర మేనిఫెస్టోలో కూడా రుణమాఫీ హామీ ఉన్న నేపథ్యంలో కేంద్రం దానిని అమలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం తప్పుతుందని భావిస్తున్నారు. అదే జరిగితే మిగతా గ్యారంటీలు




అమలుకు ఇబ్బంది ఉండదని లెక్కలు వేస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాని పక్షంలో పంట రుణాల మాఫీతోనే ఈ ఏడాది సరిపుచ్చే అవకాశం ఉంది. పింఛన్ల పెంపు, మహిళలకు ఆర్థికసాయం, ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల సాయం, ధాన్యానికి రూ.500 బోనస్, రైతు భరోసా రూ.12 వేలకు పెంపు అమలు చేసే అవకాశం లేదని తెలుస్తోంది

# తీన్మార్ మల్లన్నకు అంత వీజీఏం కాదు

మొదటిపేజీ తరువాయి

ఈయన తీన్మార్ మల్లన్న లాగే బీఆర్ఎస్ ప్రభుత్వంపై గట్టి పోరాటాలే చేశారు. ముఖ్యంగా బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ కూతురు కవిత అక్రమాస్తులకు సంబంధించిన వివరాలను బయటపెట్టి మంచి పేరు తెచ్చుకున్నారు. అంతేకాక కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రజా సమస్యలపై ప్రశ్నించడంలో వెనుకాడ లేదు. ఈ నేపథ్యంలోనే ఈయనకు యువత,పట్టభద్రుల్లో మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఈయన కూడా ఈసారి గట్టి పోటీనే ఇవ్వనున్నారు. ఈయన కూడా మల్లనకు పోలయ్యే ఓట్లలో మెజార్టీ ఓట్లను చీల్చుకుంటారని అభిప్రాయం ఉంది. పట్టబదులే ఎమ్మెల్సీ బరిలో ఉన్న మరొక కీలక అభ్యర్థి అశోక్ సార్. ఈయన అశోక్ అకాడమీ పేరుతో ఎంతోమంది నిరుద్యోగస్తులకు సుపరిచితుడు. 46 జీవో పై తనదైన శైలిలో కార్యక్రమాలు కూడా చేపట్టారు. దీంతో పట్టభద్రులు,నిరుద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల్లో ఈయన మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి వరంగల్,కరీంనగర్,ఖమ్మం గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అశోక్ సార్ గట్టిపోటినే ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొత్తంగా రాకేష్ రెడ్డి,బక్క జడ్సన్,అశోక్ సార్ ల రూపంలో తీన్మార్ మల్లన్నకు ప్రమాదం పొంచి ఉన్నట్లే అనిపిస్తుంది. అంతేకాక తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్లోని కొందరు కీలక నేతలు కూడా తీవ్రంగా వ్యతిరేకించినట్లు సమాచారం. బయటకు చెప్పలేకున్నా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి మల్లన్న అభ్యర్థిత్వంపై గుస్సాగా ఉన్నారు . వీరితోపాటు మరికొందరు కాంగ్రెస్ ముఖ్య నేతలు తీన్మార్ మల్లన్న అభ్యర్థిత్వంపై అంతర్గతంగా అసంతృప్తిగానే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే తీన్మార్ మల్లన్న గెలుపు అనేది అంత ఆషామాషి వ్యవహారం కాదని తేలిపోయింది.

# మెట్రో నష్టాలు నిజం కాదా



మొదటిపేజీ తరువాయి

ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని చులకన చేయాలని చూస్తున్నట్టే కనిపిస్తోంది. వాస్తవంగా లోతుగా తవ్వితే మెట్రో చెప్పినట్టుగా ఆ స్థాయిలో నష్టాలు లేవు. కానీ మెట్రో ఎండీ మాత్రం కేసీఆర్ కు ట్యూన్ అయినట్టు వ్యాఖ్యలు చేస్తున్నారు. హైదరాబాద్ మెట్రోలో ప్రతిరోజు 4.5 లక్షల మంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు వెళ్తున్నారు. ప్రయాణికుల ద్వారా ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థకు టికెట్ల విక్రయంతో కోటిన్నర దాకా ఆదాయం వస్తోంది. ఈ ప్రకారం సగటున ఒక్కో ప్రయాణికుడు 35 రూపాయలు చెల్లించి మెట్రోలో ప్రయాణిస్తున్నాడు. ఈ ప్రకారం సగటు ప్రయాణం దూరం 12.5 కిలోమీటర్ల కంటే తక్కువగానే ఉంది. కేవలం ప్రయాణికుల నుంచి చార్జీలు మాత్రమే కాకుండా వాణిజ్య ప్రకటనలు, స్టేషన్లు, మాల్స్ లీజుకు ఇవ్వడం ద్వారా ఆదాయం వస్తోంది. ఈ లెక్కలన్నీ కూడా ఎల్ అండ్ టీ గత ఏడాది మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో ప్రకటించినవే. ఇక ఆపరేషన్లు, ఇతర మార్గాల ద్వారా 703.20 కోట్ల ఆదాయం మెట్రోకు సమకూరింది. మెట్రో నిర్వహణ వ్యయం 429 కోట్లు పోతే.. మిగతాది మొత్తం లాభమే.. మరి మెట్రో ఎండీ చెబుతున్నట్టు నష్టాలు ఎక్కడి నుంచి వచ్చాయి.. అయితే మెట్రో రైలు, మాల్స్ నిర్మాణానికి 12,500 కోట్లకు పైగా నిధులను ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ కొంత ఈక్విటీ, మిగతావి బ్యాంకుల కన్సార్షియం నుంచి అప్పు తీసుకొచ్చింది.. 2023 మార్చి 31 తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి ప్రతి ఏడాది తీసుకొచ్చిన రుణాలపై వడ్డీనే 1,273 కోట్లను చెల్లిస్తున్నట్టు ఎల్ అండ్ టీ తన వార్షిక ఆర్థిక నివేదికలో ప్రకటించింది. ఈ వడ్డీ బారాన్ని ఎల్ అండ్ టీ ఈ ఏడాది ఆర్థిక సంవత్సరంలో తగ్గించుకుంది. షాపింగ్ మాల్స్, భూముల సబ్ లీజ్.. వంటి వాటిపై గత ఆర్థిక సంవత్సరం 900 కోట్ల వడ్డీ లేని రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఇక రాయదుర్గంలోని 15 ఎకరాల భూమిని ఒక 1,045 కోట్లకు మానిటైజ్ చేసింది. ఇందులో 512 కోట్లు గత ఏడాది ఎల్ అండ్ టీ సంస్థకు చేరాయి. ఎర్రమంజిల్, పంజాగుట్ట, హైటెక్ సిటీ ప్రాంతాలలోని షాపింగ్ మాల్స్ ను ఎల్అండ్ టీ మరో సంస్థకు సబ్ లైసెన్స్ కు ఇచ్చింది. వీటి ద్వారా 3,000 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. వీటి ద్వారా 5000 కోట్ల రుణ భారాన్ని దించుకునేందుకు ఎల్ అండ్ టీ సర్దుబాటు చేసింది. దీనివల్ల వడ్డీ భారాన్ని తగ్గించుకుంది. ఎల్ అండ్ టీ మెట్రో ఆదాయం పెరగాలంటే.. ప్రయాణికుల సంఖ్య పెరగాలి.. రద్దీని తట్టుకునేందుకు అదనపు మెట్రో రైళ్లు కావాలి.. కోచ్ ల సంఖ్యను ఆరుకు పెంచుకోవాలి. ప్రయాణికులను చేరవేసే వేళలను పెంచాలి.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఆప్ కు మరో ముప్పు



మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలో ఇటీవల ఆప్ సీఎం అరవింద్ కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్ తీసుకుని బయటకు వచ్చారు. అయితే ప్రస్తుతం ఇప్పటికీ బీజేపీ-ఆప్ మధ్య పోరు కొనసాగుతూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీకి మరో కొత్త సమస్య ఎదురయింది. అరవింద్ కేజ్రీవాల్ పార్టీ ంంఖ ఫారెక్స్ నిబంధనలకు విరుద్ధంగా విదేశాల నుంచి నిధులను పొందినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ హోం మంత్రిత్వ శాఖకు సమాచారం అందించింది. ఈ క్రమంలో మె?త్తంగా ఆప్ రూ.7.08 కోట్లను పొందినట్లు ఈడీ గుర్తించింది. 2014 నుంచి 2022 మధ్య కాలంలో కేజీవాల్ పార్టీకి ఈ నిధులు ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి అందాయని తాజాగా వెల్లడైంది.ఆమ్ ఆద్మీ పార్టీ 2022 వరకు అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, సౌదీ అరేబియా, న్యూజిలాండ్, యూఏఈ, కువైట్, ఒమన్ సహా మరిన్ని దేశాల నుంచి వివిధ దాతల నుంచి విరాళాల రూపంలో నిధులను పొందినట్లు ఈడీ పేర్కొంది. రాజకీయ పార్టీలకు విదేశీ విరాళాలపై ఉన్న ఆంక్షలను తప్పించుకునేందుకు ంంఖ తమ ఖాతాల పుస్తకంలో విదేశీ దాతల వాస్తవ గుర్తింపును దాచిపెట్టిందని ఈడీ దర్యాప్తుల్లో గుర్తించింది. విదేశాల నుంచి సేకరించిన నిధులన్నీ ఆప్ ఐడిబిఐ బ్యాంక్ ఖాతాకు జమ అయ్యాయని గుర్తించింది. ఢిల్లీ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌తో సహా ఆప్ నేతలు విదేశీ నిధులను స్వాహా చేసినట్లు గుర్తించినట్లు ఏజెన్సీ తెలిపింది.ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ (ఈఅఖీం) 2010, ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని నిబంధనలను ఉల్లంఘిస్తూ.. విదేశీ దాతల ఐడెంటిటీలు, జాతీయతలను దాచిపెట్టడం, వివరాలు తప్పుగా ప్రకటించడం, తారుమారు చేయడం ద్వారా నిధులను సేకరించినట్లు కేంద్ర ఏజెన్సీ తెలిపింది. ఆమ్ ఆద్మీ పార్టీ వాలంటీర్లు, కార్యనిర్వాహకుల మధ్య ఈమెయిల్ సంభాషణ ద్వారా ఆరోపణలు రుజువైనట్లు ఈడీ పేర్కొంది. పార్టీ అమెరికా, కెనడాల్లో క్యాంపెయిన్ ద్వారా నిధులను సమీకరించి ఫారిన్ కంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ యాక్ట్ పాటించటంలో విఫలమైందని ఈడీ పేర్కొంది. దర్యాప్తు సమయంలో ఈడీ పరిశీలించిన డేటా ప్రకారం.. కేజ్రీవాల్ పార్టీకి విరాళాలను అనేక మంది దాతలు ఒకే పాస్‌పోర్ట్ నంబర్లు, ఒకే ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, క్రెడిట్ కార్డ్‌లను విరాళం అందించేందుకు వినియోగించినట్లు గుర్తించింది. పాకిస్థాన్ నుంచి హెరాయిన్ స్మగ్లింగ్‌లో ప్రమేయం ఉన్న అంతర్జాతీయ డ్రగ్స్ కార్టెల్‌పై పంజాబ్ ఫజిల్కా జిల్లాలో నమోదైన కేసులో దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఆప్ విదేశీ నిధుల వ్యవహారం బయటపడింది. ఫజిల్కాలోని ప్రత్యేక కోర్టు పంజాబ్‌లోని భోలాత్‌కు చెందిన అప్పటి ఆప్ ఎమ్మెల్యే సుఖ్‌పాల్ సింగ్ ఖైరాను నిందితుడిగా విచారణకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలో నిర్వహించిన సోదాల్లో విదేశీ విరాళాల వివరాలతో కూడిన పత్రాలు అధికారులకు లభ్యమయ్యాయి. మరో పక్క ఆప్ ఈ అభియోగాలను తిరస్కరించింది. ఇది ఆప్ పరువు తీసేందుకు బీజేపీ పన్నిన కుట్ర అని ఢిల్లీ మంత్రి అతిషి పేర్కొన్నారు.

# ఉద్యోగాల మాటే లేదు



మొదటిపేజీ తరువాయి

చెరిగారు. 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు.. నిరుద్యోగ భృతి ఊసే లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం - వరంగల్ - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఖమ్మం - నల్లగొండ - వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గం పరిధిలో 4 లక్షల 70 వేల మంది పట్టభద్రులు ఉన్నారు. మరి అరచేతిలో వైంకుఠం చూపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..? పదేండ్ల పాటు నిజాయితీగా పని చేసిన బీఆర్ఎస్‌కు ఓటెద్దామా..? ఒక గోల్డ్ మెడల్ సాధించి ప్రజాసేవకు అంకితమైన రాకేశ్ రెడ్డికి ఓటేద్దామా..? మీడియా, యూట్యూబ్ అడ్డం పెట్టుకుని దందాలు చేసే చీటర్లకు ఓటేద్దామా..? అనేది ఆలోచించాలని పట్టభద్రులకు కేటీఆర్ సూచించారు.

**- మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు..**

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. జాబ్ క్యాలెండర్ లేదు. మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ అంటున్నాడు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. ఉద్యోగాలు ఇచ్చామని డైలాగులు కొడితే నమ్మేందుకు మనం పిచ్చోళ్లామా..? కాంగ్రెస్ చెప్పిన 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు. మీ తరపున కొట్లాడాలి అంటే మాకు బలమివ్వాలి. కానీ బాకాలు ఊదేవాళ్లకు కాదు అని కేటీఆర్ చెప్పారు.

# ఏపీలో ఈవీఎంలకు భద్రత లేదు

- అల్లర్లకు వైసీపీనే కారణం
- దాడులపై విచారణకు వేసిన సిట్ ఒక బోగస్
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



ప్రభాత సూర్యుడు : అమరావతి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయే కారణమని ఆరోపించారు. అల్లర్లపై దర్యాప్తు కోసం వేసిన సిట్ వేస్ట్ అని, దానివల్ల ఉపయోగం లేదని అన్నారు. ఏపీలో స్ట్రాంగ్ రూంలో ఉన్న ఈవీఎంలకు భద్రత లేదని, ఎక్కడా సీసీ కెమెరాలు లేవని విమర్శించారు. కిందిస్థాయిలో పోలీసులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, దాడులపై విచారణకు వేసిన సిట్ ఒక బోగస్ అని నారాయణ వ్యాఖ్యానించారు. అధర్మ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనకు వెళ్ళారని.. తెలుగుదేశం అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు అమెరికాకు పోయారని నారాయణ అన్నారు. రాష్ట్రంలో అరాచకాలు జరుగుతుంటే ఇద్దరూ విదేశాలకు వెళ్ళడం బాధ్యతా రాహిత్యమన్నారు. రాష్ట్రంలో అల్లర్లపై అఖిలపక్షం ఏర్పాటు చేయాల్సిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో అల్లర్లపై సిట్ కాదని.. జ్యూడిషియల్ విచారణ జరగాలన్నారు. బెంగళూరులో రేవ్ పార్టీపై రకరకాల కథనాలు వస్తున్నాయని, అసలు ఆ రేవ్ పార్టీకి డ్రగ్స్ ఎలా వచ్చాయో కొనుక్కోవాలన్నారు. రేవ్ పార్టీకి సంబంధం లేని వాళ్ళను బజారుకీడ్చటం సరైంది కాదని నారాయణ అన్నారు.

# ఫుట్‌పాత్ చిరు వ్యాపారులపై జీహెచ్ఎంసీ సిబ్బంది దౌర్జన్యం

- జిహెచ్ఎంసి అధికారులపై ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం. - బాధిత నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తాం...





ప్రభాత సూర్యుడు, కూకట్ పల్లి : పొట్ట కోటి కోసం అనేకమంది నిరుపేదలు గత 30 సంవత్సరాలుగా వీధి వ్యాపారాలు చేసుకుంటున్న వారిపై అధికారులు కర్కషంగా వ్యవహరించి సోమవారం ఫుట్ పాత్ ఆక్రమణ పేరిట ఎటువంటి సమాచారం లేకుండా సుమారు 200 కుటుంబాలకు చెందిన వ్యాపారాలను తొలగించారు. విషయం తెలుసుఉ స్థానిక కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న వీరి కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా కనీసం సమాచారం ఇవ్వకుండా ఇలాంటి చర్యలకు పాల్పడతారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పక్కనే ఉన్న బడా వ్యాపారస్తుల మాల్స్ కు కొమ్ము కాసే విధంగా స్థానిక ట్రాఫిక్ సిఐ తో పాటు జీహెచ్ఎంసీ అధికారులు వారికి లబ్ధి చేకూరుస్తున్నారని, దీనిపైన ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే కిందిస్థాయి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి దీనిపైన తగు చర్యలు చేపట్టకపోతే బాధిత కుటుంబాలకు తాను అండగా ఉండి వారి సమస్యను తీర్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# జనసేనాని ఎక్కడ...

ప్రభాత సూర్యుడు : కాకినాడ, ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసాయి. నెలల తరబడి ఎన్నికల వ్యూహాలు, ప్రచార కార్యక్రమాల్లో నిమగ్నమైన నాయకులు.. గెలుపు భారం దేవుడిపై వేసి రిలాక్స్ మూడ్‌లోకి వెళ్తున్నారు. ఆపధర్మ ముఖ్యమంత్రి జగన్ కోర్టు పర్మిషన్ తీసుకుని మరీ కుటుంబసమేతంగా లండన్ వెళ్లారు. టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ అమెరికా టూర్‌లో ఉన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాదులో తన ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఫామ్ హౌస్‌లో జనసేనాని ఏం చేస్తున్నారన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రికార్డు స్థాయిలో పోలింగ్ శాతం నమోదైన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో ఈసారి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచారు. బీజేపీని కూటమిలోకి తీసుకురావడంలో పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారు. పిఠాపురం నుంచి పోటీ చేసిన జనసేనాని.. ఎన్డీఏ కూటమి ప్రచారంలో కూడా కీరోల్ పోషించారు. వారాహి రథయాత్రతో రాష్ట్రాన్ని చుట్టేసిన ఆయన.. చంద్రబాబుతో కలిసి ఐదు యువగళం సభల్లో.. మోడీతో మూడు సభల్లో పాల్గొని కార్యకర్తల్లో నేతల్లో స్థైర్యాన్ని నింపారు.స్కిల్ స్కాం కేసులో చంద్రబాబును సిఐడీ అరెస్ట్ చేసినప్పటి నుంచి పొలిటికల్‌గా మరింత యాక్టివ్ అయ్యారు జనసేన అధినేత. రాజమ ండ్రి జైలు కెళ్లి చంద్రబాబును పరామర్శించి వచ్చిన పవన్.. అప్పు డే పొత్తులపై క్లారిటీ ఇచ్చారు. తెలుగుదేశం నాయకులతో సమన్వ యం చేసుకుంటూ .. ఆరు నెలలు ముందే అధికార వైసీపీపై ఎన్నికల సమరసంఖం పూరించి సవాల్ విసిరారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన దగ్గరనుంచి తాను పోటీ చేస్తున్న పిఠాపురంతో పాటు రాష్ట్రంలో జనసేన పోటీ చేస్తున్న నియోజకవర్గాలు.. మిత్రపక్షాలు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో రోడ్ షోలు నిర్వహించి.. ఆరోగ్యం సహకరించపోయినా కూట మి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించారు.ఈ ఎన్నికల్లో ఎన్డీఏ కూలమి గెలుపు ఖాయమని.. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని పవన్ కళ్యాణ్ బలంగా నమ్ముతున్నారు. ఇటీవల హైదరాబా దులో ఆయన తన పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జనసేన ముఖ్య నాయకులతో 120 నుంచి 140 సీట్లు వరకు కూటమి గెలుస్తుందని.. జనసేన 18 స్థానాల్లో గెలుపొందుతుందని.. జనసేన పోటీ చేసిన మచిలీపట్నం, కాకినాడ పార్లమెంట్ స్థానాలు కూడా కైవసం చేసుకుంటామని.. ధీమా వ్యక్తం చేశారంట.పోలింగ్ పూర్తవ్వగానే పవన్ కళ్యాణ్ వారణాసిలో ప్రధాని మోదీ నామినేషన్ కార్యక్రమానికి వెళ్లివచ్చారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com
www.prabhathasuryudu.com బుధవారం 22- 05-2024


ఎడిటోరియల్ EDITORIAL

# పీఓకే భారత్‌లో కలిసి పోతుందా

ప్రభాత సూర్యుడు, డెస్క్ : పాలకులు అసమర్థులైతే పాలన ఎలా ఉంటుందో పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ప్రజాగ్రహాన్ని పరిశీలించి అర్థం చేసుకోవచ్చు. విద్యుత్, ఆయిల్, గ్యాస్, బంగారం, బొగ్గు, గ్రాఫైట్, బాక్సైట్ లాంటి అరుదైన వనరులు పుష్కలంగా ఉండడంతో పాటు నీరు సమృద్ధిగా లభిస్తున్నా అక్కడి ప్రజలు పాలకులపై తిరుగుబాటు చేసి రోడ్లపైకి వచ్చి 4 రోజులైంది. సబ్సిడీ ధరలతో గోధుమ పిండిని, విద్యుత్‌ను సరఫరా చేయాలని, పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేస్తూ అక్కడి ప్రజలు జాక్ ఆధ్వర్యంలో 4 రోజులుగా పూర్తిగా బంద్ పాటిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన అల్లర్లు, హింసలో ఇప్పటి దాకా ముగ్గురు చనిపోయారు. అనేక మంది గాయపడ్డారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో నెలకొన్న ఎమర్జెన్సీ పరిస్థితులపై పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అత్యవసర సమావేశాన్ని నిర్వహించి పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు తక్షణమే 23 బిలియన్ల గ్రాంటు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.కాని పాకిస్తాన్ పాలకుల హామీని ప్రజలు విశ్వసించడం లేదు. గతంలో ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కారని, తమ ప్రాంత వనరులతో కోట్ల బిలియన్లు ఆర్జించి పాకిస్థాన్ తమపై ఆర్థిక అణచివేతను అమలు చేస్తున్నదని, ఇది తొలగే దాకా తమ ఆందోళనలు ఆపమని జాక్ ప్రకటించింది. భారత దేశం తక్షణమే జోక్యం చేసుకుని తమకు స్వతంత్ర ప్రతిపత్తి ప్రకటించేలా చూడాలని కూడా జాక్ బహిరంగ ప్రకటన ఇచ్చింది. అయితే భారత దేశం మాత్రం అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా వస్తే తప్ప తాము బలవంతంగా పిఒకెను స్వాధీనం చేసుకోమని ఖరాకండీగా చెబుతున్నది. కాని పిఒకె భారత్‌లో అంతర్భాగమని ఎప్పటికైనా ఆ ప్రాంతం భారత దేశంలో విలీనం కాక తప్పదని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు. దీనితో పిఒకె అంశం మరోసారి ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.ఇక్కడ వనరులన్నిటినీ పాకిస్థాన్ ప్రభుత్వ పాలకులు కాజేసి తమ దేశానికి లాభాలు అందించడమే కాక, మంచి నీరు, వైద్య సౌకర్యం వంటి కనీస మౌలిక వసతులు కల్పించకుండా తమను చాలా దీనంగా చూస్తున్నారని ప్రజలు తిరుగు బాటు చేపట్టారు. మరో వైపు పాక్ పన్నుల భారం, అధిక ద్రవ్యోల్బణం, గోధుమ ధరలు పెరగడం విద్యుత్ కొరతకు సంబంధించి ఫిబ్రవరిలో కుదిరిన ఒప్పందాన్ని ప్రభుత్వం అమలు చేయకపోవడం తదితర ప్రధాన సమస్యలపై జమ్ముకశ్మీర్ జాయింట్ ఆవామీ కమిటీ ఈ నెల 10న శుక్రవారం బంద్‌కు, 11న లాంగ్ మార్చ్‌కు పిలుపు ఇవ్వడంతో ప్రజలు ఆందోళన చేపట్టారు. నిరసనకారులు, భద్రతా బలగాల మధ్య సంఘ ర్షణ తీవ్రమై రాళ్లు విసురు కోవడం, కాల్పులు జరగం వరకు దారి తీసింది. సైన్యం కాల్పులకు ముగ్గురు పౌరులు ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తలెత్తిన అల్లర్లలో ఒక పోలీస్ అధికారి సహా మరికొందరు పౌరులు ప్రాణాలు కోల్పోయారు.ఆందోళన చేపట్టిన ప్రజలపై సైన్యం కాల్పులు జరపడాన్ని ఉద్యమకారుడు అంజాద్ మిర్జా తీవ్రంగా ఖండించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు స్వాతంత్ర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున ప్రజాందోళనలు మిన్నుముట్టడానికి చివరకు హింసాత్మకంగా మారడానికి పాకిస్థాన్ సాగిస్తున్న దోపిడీ విధానాలే కారణమని చెప్పక తప్పదు. స్థానిక మంగ్లా డ్యామ్ నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తు నుంచి వచ్చే మొత్తం ఆదాయం పాకిస్థాన్ ప్రభుత్వమే తీసుకుంటోంది తప్ప ఒక్క పైసా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రభుత్వానికి అందించడం లేదు. మంగ్లా డ్యామ్ లో 1400 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. వీటిలో 300 మెగా వాట్ల విద్యుత్ స్థానికంగా ఇస్తామని గతంలో స్థానిక ప్రభుత్వానికి పాక్ హామీ ఇచ్చినా ఆ హామీ నీటి మూటగానే మారింది. ఈ విద్యుత్‌ను పాకిస్థాన్‌లోకి తరలిపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీస్తోంది. పాకిస్థాన్ లోని పంజాబ్ ప్రజలతో పోలిస్తే వారి కన్నా ఇక్కడి ప్రజలు ప్రతి యూనిట్‌పై అధిక ధర చెల్లించడం ప్రజల్లో అసంతృప్తిని రేపింది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని నీలం లోయలో లభించిన 40 బిలియన్ డాలర్ల విలువైన అమూల్య రత్నాలను పాక్ వెలికితీసి విక్రయించుకొంది. ఏటా 300 కోట్ల పాకిస్థానీ రూపాయలకు సరిపడా పువ్వులు, వనమూలికలను పంటనంతా పాక్ కార్పొరేషన్లే అమ్ముకొంటున్నాయి. ఇదే కాకుండా ఏటా 20 లక్షల వృక్షాలను నరికేసి పాక్‌కు తరలించి అమ్ముకుం టున్నారు.ఇన్ని విధాలుగా పాక్ ఆక్రమిత కశ్మీర్ దోపిడీకి గురవుతున్నా స్థానిక మౌలిక సదుపాయాలు సమకూరడం లేదు. స్థానికంగా మంచి నీటి వ్యవస్థలు ఏర్పాటు కాలేదు. మురికి నీరే ప్రజలకు శరణ్యం. దీంతో ఏటా వేల మంది ఆస్పత్రి పాలవుతున్నారు. పాక్ దోపిడీ విధానాలపై విసుగెత్తిన ప్రజలు పాక్ పాలకులపై తరచుగా తిరుగుబాటు చేయడం పరిపాటి అవుతోంది.

# సిసిఎస్ ఏసీపీ ఇంట్లో ఏసీబీ రైడ్స్ కలకలం

– వెలుగులోకి విస్తుపోయే విషయాలు



ప్రభాత సూర్యుడు – హైదరాబాద్ : నగరంలోని పలుచోట్ల ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహిస్తున్నారు. సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనకు సంబంధించిన పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనకు సంబంధించిన పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. అత్యంత సంచలనం కలిగించిన సాహితీ ఇన్‌ఫ్రా కేసును ఉమామహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రత్యేక చీఫ్ అధికారిగా ఆయన ఉన్నారు. పెద్ద ఎత్తున సాహితీ సంస్థ మోసాలకు పాల్పడిన విషయం తెలిసిందే.

– బీజేపీ నేతకు బెదిరింపులు

సీసీఎస్ ఏసీపీ ఉమా మహేశ్వరరావు ఇంట్లో ఎనిమిది గంటలుగా ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. గతంలో ఇబ్రహీంపట్నం ఏసీపీగా ఉన్న సమయంలో ఉమా మహేశ్వరరావుపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. భూ వివాదాల్లో తలదూర్చి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. సాహితీ ఇన్ ఫ్రా కేసులో నిందితుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. నిందితులకు సపోర్ట్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నాడని పలు ఫిర్యాదులు అందాయి. సోదాల్లో భాగంగా ఇప్పటికే పెద్ద మొత్తంలో నగదు, బంగారాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో భాగంగా ఉమా మహేశ్వరరావు బ్యాంకు లాకర్లను అధికారులు గుర్తించారు. గతంలో బీజేపీ నేత చరణ్ చౌదరిని బెదిరించి , టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధకిషన్ రావు సహాయంతో రూ.30 లక్షలు నగదుని చరణ్ స్నేహితులు ద్వారా ఏసీపీ ఉమామహేశ్వరరావు నగదు బదిలీ చేయించుకున్నారు. ఏక కాలంలో ఎనిమిది చోట్ల..ఏపీ , తెలంగాణాలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. సోదాల అనంతరం ఏసీబీ అధికారులు పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

– భారీగా ఇస్తులు..!

ఫ్రీలాచింగ్ ఆఫర్లతో బాధితుల నుంచి భారీగా సొమ్ములను వసూలు చేసింది. సుమారుగా రూ.1800 కోట్ల వరకు ఈ సంస్థ మోసాలకు పాల్పడిందని సీసీఎస్ అధికారులు నిగ్గు తేల్చారు. సాహితీ సంస్థ కేసులోనూ ఉమామహేశ్వరరావు అవకతవకలకు పాల్పడినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఆదాయానికి మించి పెద్ద ఎత్తున ఆస్తులను కూడబెట్టారని ఏసీబీకి ఉమామహేశ్వరరావుపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో నిఘా ఉంచిన ఏసీపీ అధికారులు ప్రస్తుతం సోదాలు కొనసాగిస్తున్నారు. ఈ సోదాలు కలకలం రేపుతున్నాయి.

– ఆ రెండు అంశాలపై ఏసీబీ దృష్టి

సాహితీ ఇన్‌ఫ్రా బాధితులు 2500కు పైగా ఉన్నారు. బాధితుల నుంచి ఈ సంస్థ పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడింది. ఫ్రీలాచింగ్ పేరుతో పూర్తిస్థాయిలో భవనాలు నిర్మించి ఇస్తామని సదరు సంస్థ బాధితులను మోసం చేసి పలు ప్రాజెక్టుల్లోకి నగదును మళ్లించింది. ఈ సంస్థపై సీసీఎస్‌లో కేసు నమోదైంది. ప్రత్యేక దర్యాప్తు బృందానికి ఉమామహేశ్వరరావు చీఫ్‌గా ఉన్నారు. ఆయనను నియమించిన తర్వాత బాధితులకు ఎక్కడ న్యాయం జరగలేదు. సాహితీ ఇన్ ఫ్రా కేసు, ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఈ రెండు అంశాలతో ఏసీబీ అధికారులు గంటసేపటి నుంచి సోదాలు చేస్తున్నారు.

– 10 టీం లతో పలు ప్రాంతాల్లో సోదాలు

ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడిన అధికారులు పలు ప్రాంతాల్లో రైడ్స్ చేస్తున్నారు. ముందుగా అశోక్ నగర్‌లోని ఏసీపీ ఇంట్లో తనిఖీలు చేస్తున్నారు. ఈ సోదాల్లో పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏసీపీ బంధువులు, స్నేహితులు, సన్నిహితంగా ఉండే వారి నివాసాల్లో ఈ సోదాలు కొనసాగు తున్నాయి. పది టీమ్‌లుగా ఏర్పడి పలు ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నా రు. అత్యంత వివాదాస్పద అధికారిగా ఉమామ హేశ్వరరావుకు పేరుంది. ఆయన పనిచేసిన పలు ప్రాంతాల్లోనూ భారీగా అవకతవకలకు పాల్పడిన ట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈయనపై అవినీతి ఆరోపణలు ఉండటంతో పాటు మహిళలను అసభ్యంగా దుర్భాషలు ఆడతారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

# భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి





- స్ట్రాంగ్ రూమ్ లో ఉన్న ఈవీఎం లపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- స్ట్రాంగ్ రూమ్ ల భద్రత పరిశీలన
- జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రభాత సూర్యుడు : పటాన్ చెరు: ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఆర్ఓ, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. మంగళవారం పటాన్ చెరు సమీపంలోని రుద్రారం గీతం యూనివర్సిటీ కళాశాలలో, స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిన నారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్, ఎల్లారెడ్డి, కామారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్ లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డు లను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్ట్రాంగ్ రూమ్ ల వద్ద భద్రత కట్టుదిట్టంగా ఉండా లని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి రవీంధర్ రెడ్డి, సర్వేయర్ కోటేశ్వరావు, ఎఆర్ఓ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్... ఇంకా... ఇంకా...

ప్రభాత సూర్యుడు : కరీంనగర్, ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కె.తారక రామారావు ఇంకా ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నికల పూర్తాయి దాదాపు ఏడు నెలలు కావస్తున్నా..మేము ప్రచారంలో కొన్ని మెలుకువలు పాటిస్తే గెలిచే వారిమేమోననే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వరంగల్,కరీంనగర్,ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ఆసక్తికరంగా మారింది. ఈ సందర్భంగా కేటీఆర్ పలు ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెండు దఫాల్లో అనేక కీలకమైన పథకాలను అమలు చేసిందన్నారు. రైతుబంధు,రైతు రుణమాఫీ,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,రైతు భరోసా,రైతులకు ఇన్సూరెన్స్, చేనేతకు చేయూత, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, పల్లె, పట్టణ ప్రగతి, ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ స్థాపన, ప్రతీ నియోజకవర్గానికి మెరుగైన గురుకులాలు వంటి అనేక స్కీమ్స్, అభివృద్ధి పనులను తమ సర్కార్ ఇంప్లిమెంట్ చేయగలిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వ హయాంలో అమలైన పథకాల గురించి గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు స్పష్టంగా వివరించడంలో బీఆర్ఎస్ పార్టీ విఫలమైందనే అభిప్రాయాన్ని ఆయన ఇప్పటికీ వెలిబుచ్చడం విస్మయం కలిగిస్తోంది. ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా కేటీఆర్ లో ఉన్న అధికార దాహం ఇంకా పోనట్లే అర్థమవుతుంది. అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకనే ఆయన ఈ రకమైన స్టేట్మెంట్లు ఇస్తున్నట్లు..తెలుస్తోంది. అందుకే ఈసారి లోక్సభ ఎన్నికల్లో గనుక బీఆర్ఎస్కు పూర్తి వ్యతిరేకమైన ఫలితాలు వస్తే ఆయన అసలు తట్టుకోలేరని విమర్శకులు అంచనా వేస్తున్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY CHERUKU UPENDAR, PRINTED AT AKSHAYA PRINTERS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR (V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EDITOR: CHERUKU UPENDAR, PUBLICATIONS AT HAMSA PUBLICATIONS, H.NO.7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR(V), ABDULLAPURMET (M), HAYATH NAGAR-501 505, RANGAREDDY DIST/HYDERABAD CITY, TELANGANA. EMAIL: PRABHATHASURYUDUEDITOR@GMAIL.COM, RNI: TELTEL12215